18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 14 నవంబరు 2024 పేజీలు 8



గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనం కమిటీ హాల్‌లో 'రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్, ఎన్‌సిఆర్‌టిసి పాత్రపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, గృహ, పట్టణ వ్యవహారాల శాఖ ప్రతినిధులు.

# ఓఎంసి నిధులు కాజేశారు!!

- మున్సిపల్ అద్దె షాపుల డబ్బు స్వాహా చేసిన ఆర్ఐలు
- అద్దెదారులకు నకిలీ బిల్లులు ఇచ్చిన వైనం
- గత ప్రభుత్వంలో అక్రమాలకు తెరలేపిన ఓఎంసి సిబ్బంది
- ఓఎంసి అక్రమాలపై డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కలెక్టర్ అన్సారియాకు ఫిర్యాదు
- సుమారు రూ.4 కోట్లు మేర కాజేసినట్లు అంచనా

**ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో వైకాపా హయాంలో దొంగలుపడ్డారు. రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని కోట్లు కాజేశారు. మున్సిపల్ షాపుల అద్దెల బకాయిల కోట్ల రూపాయలను దిగమింగారు. పర్యవేక్షించే వారు ప్రశ్నించే వారు లేకపోవడంతో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని రెవెన్యూ విభాగం పీకలలోతు అవినీతిలో కూరుకుపోయింది.**

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో ఇచ్చిన నకిలీ రశీదులు

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయాన్ని వైకాపా హయంలో కొందరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పక్కదారి మళ్లించి భారీగా గండికొట్టారు. ఓఎంసి పరిధిలో 507 మున్సిపల్ అద్దెషాపులు ఉండగా వీటిద్వారా ప్రతి ఏట ఓఎంసికి 4.39 కోట్ల రూపాయలు ఆదాయం ఖజానాకు జమకావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 42 లక్షలు మాత్రమే వసూలు కావడంతో లోతుగా పరిశీలించిన కొందరు అధికారులకు విస్మయం కలిగించే విషయాలు బహిర్గతమయ్యాయి. ఓఎంసి పరిధిలోని మున్సిపల్ అద్దెషాపుల ద్వారా వసూళ్లు చేసిన మొత్తాన్ని వైకాపా హయంలోని

మిగతా 3లో

# బడ్జెట్‌తో ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తుకు అడుగులు

- అస్తవ్యస్తపాలనను సరిదిద్ద గల నేత చంద్రబాబు
- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా పాలన
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నూతన పాలసీలు
- 2047 విజన్ డాక్యుమెంట్‌తో అభివృద్ధి పరుగులు
- అసెంబ్లీ వేదికగా గత వైసిపి, కూటమి ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని వివరించిన ఎమ్మెల్యే ఏలూరి

సూర్యప్రతినిధి, బాపట్ల



వైసిపి అరాచక పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలు అస్తవ్యస్తమయాయని, మళ్లీ ముందుచూపు ప్రణాళికలు కలిగిన విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయని, 2047 నవ్యాంధ్ర

మిగతా 8లో


# అమృతమూర్తికి అశ్రునివాలి



కీ॥శే॥ దేవరపు హనుమంతరావు గారు
జననం : 09-01-1957 మరణం : 29-10-2024
ప్రముఖ పారిశ్రామికవేత్త
శ్రీ హనుమాన్ స్టోన్ క్రషర్ - నుచ్చుపాద
ధనలక్ష్మి స్టోన్ క్రషర్ - మాండ్య

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి
అందరిని ఆదరించే మంచి మనసున్న మహా మనిషివి,
మీ ఆకస్మిక మరణం మమ్ములను కలచి వేసింది. మీరు మాతో గడిపిన
మధురస్మృతులు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
బాధాతప్త హృదయాలతో....

భార్య :
దేవరపు ఆదిలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్, నుచ్చుపాద

కుమారులు - కోడళ్ళు
దేవరపు రవిబాబు - శ్రీమతి నందిని
దేవరపు చంద్రబాబు - శ్రీమతి అరుణకుమారి
గ్యాస్ట్రో ఎంట్రాలజీ, బెంగులూరు
దేవరపు చెన్నకేశవులు - శ్రీమతి జనని
మరియు మనవళ్లు - మనుమరాళ్ళు

పెద్దకర్మ : తేది : 14-11-2024 గురువారం పామూరు (మం), నుచ్చుపాద గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

## పలు వార్డులు తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. 9వ వార్డు చిల్లర గొల్లపాలెం నందు ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించి వాడుకలో లేని రీడింగ్ రూమును పరిశీలించారు. వెంటనే దానిని బాగు చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ సిబ్బంది ఆదేశించారు, 18వ సచివాలయమున ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఇస్లాంపేట నందు ఉన్న ఈద్గాను ఆయన పరిశీలించారు.ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్, రెవిన్యూ అధికారి షేక్. జబ్బార్ ఉన్నారు.

## పురపాలక సంఘం వాహనాలకు వీల్స్ ఐ కంపెనీ జిపిఎస్ ట్రాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ప్రజలకు సరఫరా చేసే మంచినీటి ట్యాంకర్లకు పట్టణములో చెత్తను సేకరించు ట్రాక్టర్లకు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాల ప్రకారం వీల్స్ ఐ కంపెనీ వారి ద్వారా జి.పి.ఎస్ ట్రాకర్లను అమర్చడం జరిగింది.తద్వారా పారదర్శకంగా అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా తీరును స్వయంగా చరవాణి నుండే పరిశీలించ గలిగే సౌలభ్యం వున్నది అని తెలిపారు.

## పుణ్య స్నానాలకు వచ్చే యాత్రికులకు అన్ని ఏర్పాట్లు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 15వ తేదీన మండలంలోని నిజాంపట్నం హార్బర్, దిండి పరిశావారిపాలెం, బీచులకు సముద్రం స్నానాలకు వచ్చే యాత్రికులకు వసతులు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి స్నానానికి భక్తులు, యాత్రికులు, ఇటువంటి ఇబ్బందులు పడకుండా వారికి కావాల్సిన వసతులను ఏర్పాటు చేసి జాగ్రత్తలు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి రవిశంకర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్కౌట్‌తో నిస్వార్థమైన సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులు నిస్వార్థమైన జీవితమును అలవాటు చేసుకోవడానికి స్కౌట్ ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం అన్నారు. కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ నెల 9 నుంచి జరుగుతున్న స్కౌట్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పురుషోత్తం మాట్లాడుతూ దేశ ప్రజలకు సేవ చేయడంతో పాటు ప్రభుత్వ పోటీ పరీక్షలలో విద్యార్థులకు రిజర్వేషన్ల ,ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెక్రటరీ టి.వెంకటరాజు, శ్రీనివాసరావు,హెచ్ ఎం శ్రీనివాసరావు, ఎం డి సాదిక్ స్కౌట్ అధికారులు డి ఎల్ నారాయణ, బి.రవీంద్రబాబు, కాకుమాను లాజర్, అబ్దుల్ నాజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులతో అంగన్వాడీ కేంద్రాలు



బాపట్ల మేజర్‌న్యూస్: ప్రతి అంగన్వాడి కేంద్రానికీ తాగునీరు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లపై అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ చాంబర్లో బుధవారం ఆయన సమీక్షించారు.అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అసౌకర్యం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. తాగునీటి సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 458 ఉన్నాయన్నారు. మరుగుదొడ్లు లేని అంగన్వాడీ కేంద్రాలు 190 ఉన్నాయన్నారు. కనీస సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. ఒక కేంద్రంలో ఒక మరుగుదొడ్డి నిర్మాణం కొరకు రూ.36,000 లు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల కొరకు రూ 68.40 లక్షలు నిధులు విడుదలయ్యాయన్నారు. అలాగే తాగునీటి కొళాయిలు ఏర్పాటు కొరకు ఒక్కొక్క కేంద్రానికి రూ.17,000లు చొప్పున నిధులు కేటాయించిందన్నారు. 458 కేంద్రాలకు రూ.77.86 లక్షలు నిధులు విడుదలయ్యాయని వివరించారు. తాగునీటి సౌకర్యానికి ప్రస్తుతం కేటాయించిన నిధులు చాలడం లేదని, దూరం నుంచి పైప్ లైన్ వేయడం లేదా బోర్లు వేయాల్సి వస్తుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ కు నివేదించారు. అదనంగా రూ.45 లక్షలు నిధులు అవసరమని అంచనాలు వేసి కలెక్టర్ కు విన్నవించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఆయా పంచాయతీల అనుసంధానంతో అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. వేగంగా పనులు చేపట్టాలని, నిర్లిప్తం ఉండరాదని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు మనం మంచి చేయాలంటే మొక్కలు నాటాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: భవిష్యత్ తరాలకు మనం మంచి చేయాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర్లోని ఇండియన్ బ్యాంకు బజార్ మొదట్లో ఉన్న చెత్త పాయింట్ ను శుభ్రం చేసి అక్కడ మొక్కలు నాటారు. ప్రతి రోజు వేలమంది తిరిగే ఇండియన్ బ్యాంకు బజార్‌లో వేసే చెత్తను ఎప్పటికప్పుడు మునిసిపల్ కార్మికులు శుభ్రం చేస్తున్నప్పటికీ, మరల ఆ ప్రాంతం చెత్తతో నిండి ఉండటం వలన ప్రజలు అసౌకర్యానికి గురిఅవుచున్నందున, మునిసిపల్ అధికారులు ఆ ప్రాంతంను శుభ్రం చేసి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో డి.ఎస్.పితో పాటు, మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ, , వైస్ చైర్ పర్సన్స్ జి. ప్రశాంత్ కుమార్, టి. కాశీ విశ్వ నాథ గుప్త, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కోడె గౌరీ శంకర్ ,శానిటేషన్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి 416వ జయంతి వేడుకలు పట్టణంలోని కాకాని పాలెం నందుగల వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు పంపిణీ చేయడమైనది. భక్తులు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆనాడే రాసిన కాలజ్ఞానంలో అద్దంకి పట్టణం గురించి అద్భుతంగా వర్ణించారు. అద్దంకి నుండి బ్రహ్మంగారి మఠమునకు ప్రతి రోజు ఆర్టిసి బస్సు ఏర్పాటు చేయటం సంతోషకరమైన విషయం అన్నారు. భక్తులెల్లరు వెళ్లి స్వామివారిని దర్శించు కుని స్వామివారి ఆశయాలకు అనుగుణంగా అందరం నడుచుకోవాలని దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ పొన్నపల్లి బ్రహ్మానందం అన్నారు. పూజా కార్యక్రమంలో చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ఏలూరు వీర బ్రహ్మాచారి, ఉలవల పూడి రవి, అద్దంకి టౌన్ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్రా కుల రామాంజనేయులు, బిసి నాయకులు చెన్నుపల్లి కోటిలింగాచారి, టీడీపీ విద్యార్థి విభాగ నాయకులు అద్దంకి నరేష్, మిద్దె బోయిన ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

# భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



బాపట్ల మేజర్‌న్యూస్: పలు గ్రామాలలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందని యువ మోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ ఆయన నివాసంలో బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో రాజకీయంగా ప్రధాని నరేంద్రమోదీ అత్యంత శక్తివంతుడుగా పనిచేస్తున్నారని, ప్రధాని మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికై 60 ఏళ్ల రికార్డ్‌ను తిరగరాశారు. అమెరికాతో, మరోవైపు రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ అధినేతలతో స్నేహబంధాలు కొనసాగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను నాలుగు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, బొమ్మిశెట్టి ప్రసాద్, కర్నాటి మోహన్, సుజిత్, మురళి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర వ్యాధి ఎంతో చేదు: డాక్టర్ సిద్ధార్థ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నవంబర్ 14 అంతర్జాతీయ మధుమేహ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ్ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు పట్ల పలు సూచనలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద ఆడ మగ అందరికీ వస్తున్న వ్యాధి చక్కెర వ్యాధి. శాస్త్రీయ ఆహారాలు స్వీకరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మనిషి యొక్క జీవనశైలి మార్పులు మధుమేహ నిర్వహణకు మూల స్తంభం అని తెలియజేశారు.ఇన్సులిన్ తీసుకొని టైప్ 2 మధుమేహం ఉన్న వారికి నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు వంటి సాధారణ ఆహార మార్పులు చేసుకోవాలి. కూర గాయలు, పండ్లు, చిక్కుళ్ళు,తృణ ధాన్యాలు, పాల ఉత్పత్తుల నుండి కార్బోహైడ్రేట్ తీసుకోవడం, ఫైబర్ అధికంగా ఉండే తక్కువ గ్లైసెమిక్ లోడ్ ఉన్న ఆహారాలకు ప్రాధాన్య తనిస్తుంది, ముఖ్యంగా చక్కెరలను కలిగి ఉన్న ఇతర వనరుల కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉండే ఆహారం గ్లూకోజ్ జీవక్రియను మెరుగుపరచడానికి సివిడి ప్రమాదాన్ని తగ్గించడానికి పరిగణించబడుతుంది. పండ్లు, మొలకలు, గింజలు మొదలైన ఆరోగ్యకరమైన చిరుతిండి ఎంపిక చేసుకోవాలి.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి టివి రమణమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వ తేదీ వరకు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు ,పుస్తక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోలీసు రావు,ఉపాధ్యాయులు ఎం.ఇందుమతి, లీలా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## యాత్రికుల కోసం రహదారులకు మరమ్మతులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 15వ తేదీన యాత్రికులు, భక్తులు, పుణ్య స్నానాలకు సముద్రతీరానికి వచ్చేవారి సౌకర్యార్థం కోసం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సోదరుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో దిండి పరిశవారి పాలెం సముద్ర తీరానికి వెళ్లే రహదారికి మట్టితోలి పనులు ముమ్మరం చేస్తున్న దిండి, పరిశవారి పాలెం టిడిపి నాయకుడు పరశ కిషోర్ నాయకులు ఉన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీఓ అడ్డూరి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 20 గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎం పీటీసీలకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఈ ఓ ఆర్ డి జనపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు

## బాపట్ల దేవాలయంలో ఇ-హుండీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భక్తులు ఇచ్చే విరాళాలు క్యూ ఆర్ కోడ్ ద్వారా దేవాదాయ శాఖ దేవాలయం అకౌంట్ కు చేరే విధంగా ఇ-హుండీ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బాపట్ల బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదగా శ్రీ భవన్నారాయణ స్వామి వారి దేవస్థానం నందు దేవస్థానము కార్యనిర్వాహనాధికారి దివి వెంకటేశ్వర్లు,వంశ పారంపర్య ధర్మకర్త, ఆలయ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది సమక్షము లో బుధవారం ప్రారంభించారు.





# గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని గోనుగుంట మరియు కే.వి.పాలెం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో రోజు కు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉద్యానశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ నిమ్మ తోటను పరిశీలించి ఆకుముచ్చనల్లికి నివారణ చర్యలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

**పెద్ద దోర్నాలలో...**

మండలంలోని అయినముక్కల, తిమ్మాపురం గ్రామలలో వ్యవసాయశాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో సాగు చేసిన శెనగ, మిరప పంటలను క్షేత్ర సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఏ.చైతన్య కుమార్, వి.హెచ్.ఎ.బి. సుస్మిత, వి.ఏ ఏ.శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

**సింగరాయకొండలో...**

వరి రైతులు రబి సీజన్లో వేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ.నిర్మలాకుమారి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పాకల, ఉల్లపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వరి రైతులకు నారు మళ్ళలో తీసుకోవలసిన రక్షణ చర్యలను తెలిపారు. మండలవ్యవసాయ అధికారులు, వ్యవ సాయ అను బంధ సంఘాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**వెల్లిగండ్లలో...**

కూటమి ప్రభుత్వం రైతులను, పాడిని ప్రోత్సహించేందుకు పశుగ్రాసంపై దృష్టి సారించుచందని. పశుగ్రాసం పెంచేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సంవత్సరం పాటు రైతులకు గడ్డి పెంపకం కి వివిధ రూపాల్లో నగదు ప్రోత్సాకం అందిస్తుందని నియోజవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి తెలిపారు. వెలిగండ్ల టీడీపీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తలు, రైతులతో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, కొండు శ్రీను, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, సుంకరి కృష్ణయ్య రైతులు పాల్గోన్నారు.

**కురిచేడులో...**

మండల పరిధిలోని పడమర వీరాయపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలోని వెంగాయపాలెం గ్రామం కురిచేడు గ్రామరైతు సేవా కేంద్రం పరిధిలోని కురిచేడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను బుధవారం మండల వ్యవసాయాధికారి, కురిచేడు మధు బాబు అధ్యక్షతన నిర్వహించారు. అంతేకాకుండా మండల వ్యవసాయధికారి మధు బాబు మాట్లాడుతూ వరి, పొగాకు, కంది పంటలలో ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు వాటి సస్య రక్షణ చర్యలు గురించి రైతులకు తెలియచేయడం జరిగింది. అనంతరం ఉద్యానశాఖ అధికారిణి సంధ్య మాట్లాడుతూ మిరప పంటలో ప్రస్తుతం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**టంగుటూరులో...**

రైతులు పొగాకు పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ సాగు పంటలు సాగు చేసుకోవాలని ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని మర్లపాడు, కందులూరు గ్రామాలలో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా మినుము, శనగలు పంటలు వేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.స్వర్ణలత, వెటర్నరీ అధికారి సుబ్బారావు, పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్, ప్రకృతి వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన సహాయకులు సిహెచ్ సుజాత, విస్తరణ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పలువురు వ్యవసాయ, అను, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

**పంగులూరులో...**

సాంకేతిక పద్ధతులు అవలంబించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక ఫల సాయం సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించగలరని ఎఐ సుబ్బారెడ్డి అన్నారు. రేణంగివరం మరియు కశ్యపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగ రైతులు సాగుచేసిన వరి మరియు మినుము పంటలు పరిశీలించారు.తరువాత గ్రామసభ నిర్వహించారు. సమవేశంలో రైతు సేవా సిబ్బంది శివాని, ఏఈవో ప్రభాకరరావు, రైతులు పాల్గొన్నారు.

## ఓఎంసి నిధులు కాజేశారు!!

మొదటి పేజీ తరువాయి కొందరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మున్సిపాలిటీకి జమ చేయకుండా అద్దెదారులకు నకిలీ బిల్లులు ఇచ్చారు. ప్రస్తుతం విచారణకు వెళ్లిన అధికారులకు అద్దెదారులు తాము బకాయిలు చెల్లించామని బిల్లులు చూపుతున్నారు. అయితే ఆ బిల్లుల్లో ఉన్న నగదు మాత్రం మున్సిపలిటీకి జమ అయినట్లు ఎక్కడా ఆధారాలు లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. 2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో కొందరు నాయకులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను అడ్డుపెట్టుకొని ఈ భారీ అక్రమాలకు తెరలేపి కోట్ల రూపాయలను కాజేశారని స్పష్టమౌతుంది.

**డిప్యూటీ సిఎంకు ఫిర్యాదు**

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ అద్దెషాపుల బకాయిల విషయంలో జరిగిన నిధుల స్వాహా గురించి కొందరు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఓఎంసిలో మున్సిపల్ అద్దెషాపుల నుంచి వసూలైన మొత్తంపై లోతైన విచారణ చేయాలని షాపుల వారీగా తనిఖీలు చేస్తే మరిన్ని విషయాలు బహిర్గతమవుతాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఓఎంసి పాలకులు మున్సిపల్ ఆదాయంపై ఉదాసీనంగా వ్యవహరించడం వలన కొందరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఈ అక్రమాలకు తెరలేపి దొంగ బిల్లులు అద్దెదారులకు ఇచ్చి కోట్ల రూపాయలు స్వాహా చేసినట్లు స్పష్టమౌతుంది. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అరిన్ని అక్రమాలు బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

## అపరిచిత వ్యక్తులు వద్ద పాత ఇనుము, వైర్లు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

**ఒంగోలు రూరల్ సీ.ఐ ఎన్.శ్రీకాంత్ బాబు**

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఇనుము, రాగి వైర్లు లాంటి వస్తువులు వ్యాపారులు కొనుగోలు చేస్తే వారు పట్టుబడితే వ్యాపారం చేసే వారినికూడా బాధ్యులను చేస్తామని ఒంగోలు రూరల్ సిఐ ఎన్. శ్రీకాంత్‌బాబు హెచ్చరించారు. బుధవారం పాత ఇనుము వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు రూరల్ సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రంలో కొన్ని గ్రానైట్ కంపెనీల్లో యజమానులు లేకుండా పాత ఇనుము వస్తువులు తీసుకువచ్చి వ్యాపారుల దగ్గర అమ్మకాలు చేపడుతున్నారని అట్టివారిని పోలీసులు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాత ఇనుము వ్యాపారులు నాయబ్ రసూల్ షేక్ బాజీ, రామకృష్ణ, ధనలక్ష్మి, రాణి, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, లక్ష్మణరావు, నూర్ బేగ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో కుటుంబానికి ఆర్థిక భరోసా



పొదిలి, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కాటూరివారిపాలెం గ్రామంలో పొదిలి మండలం తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం జరుగుతుంది. టిడిపి సభ్యత్వం తీసుకోవడం వలన ఆయా కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందన్నారు.

కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా టిడిపి అధిష్టానం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పోక శ్రీను, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ రామ్ గోపాల్‌వర్మ ఇంటికి వెళ్లి నోటీసులు జారీ



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ప్రముఖ సినీ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఇంటికి వెళ్లి మద్దిపాడు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 19న మద్దిపాడు పోలీస్ స్టేషకి రావాలని నోటీసులో ఉన్నట్లు సమాచారం. మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో 'వ్యూహం' సినిమా సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్, వారి భార్య అయిన బ్రాహ్మణి, కుటుంబ సభ్యులను 'భావ స్వేచ్ఛ ప్రకటన హక్కు'ను చూపిస్తూ సమాజంలో ఎవ్వరు తలెత్తుకో లేనటువంటి విధంగా మహిళలు అనే గౌరవం లేకుండా కించపరిచేలా పోస్టు పెట్టారని మద్దిపాడు మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి రాంగోపాల్ వర్మ ఇంటికి వెళ్లి మద్దిపాడు ఎస్సై నోటీసులు సర్వ్ చేశారు. ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం చోటు చేసుకుంది.

## కూల్ డ్రింక్ షాపులో అక్రమంగా ఉంచిన మద్యం సీసాలు స్వాధీనం

**దుకాణదారుడు పై కేసు నమోదు**

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి హోండా షోరూం సమీపంలోని కూల్ డ్రింక్ షాపులను బుధవారం ఎస్సై వి. వేమన, సిబ్బందితో తనిఖీ చేశారు. అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఆరుమద్యం సీసాలు దొరికాయని, దుకాణానికి చెందిన ఒకరిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేమన తెలిపారు.

## ఫిర్యాదుతో అవినీతి అధికారి ఇన్చార్జి డిపిఓపై వేటు

**జిల్లా కలెక్టర్‌కు సుజన్ మాదిగ అభినందనలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కలెక్టర్‌కు మాదిగ సంక్షేమ పోరాట సమితి ఫిర్యాదుతో జిల్లా పంచాయతీ ఇన్చార్జి అధికారిగా పనిచేసిన టి.ఉషారాణి అవినీతి ఆరోపణలపై, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ గత నెల 17వ తేదీ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో, పూర్తిస్థాయి విచారణ జరిపి, ఆమెపై శాఖా పరమైన చర్యలు కొరకు, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమాచారం పంపడంతో బుధవారం ఆమెను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. అదేవిధంగా అవినీతికి పాల్పడిన అధికారుల భరతం పడుతుందని దీంతో ప్రజలు, ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ కు మంచి అభినందనలు వస్తున్నాయన్నారు.

## 29 డివిజన్‌లో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో 29వ డివిజన్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కొనసాగుతోంది. డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ నేతృత్వంలో జోరుగా సభ్యత్వ నమోదు దూసుకెళ్తుంది. 4వ రోజు అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు చేసినట్లు తెలియచేశారు. టిడిపి సభ్యత్వం అంటే మన కుటుంబానికి ఆర్థిక భరోసా అని వివరించారు.

## బిబి హెచ్ డిగ్రీ కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ నందు 14వ తేదీ గురువారం నుండి ఇంటర్ కాలేజీ టోర్నమెంటు మరియు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సెలక్షన్స్ వెయిట్ లిఫ్టింగ్ విభాగం మెన్స్,ఉమెన్స్ ) జరుగునని ఈ సెలక్షన్ కు ఆంధ్రకేసరి యూనివర్సిటీతో అనుబంధ కళాశాలలు అయినటువంటి డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ కళాశాలలో చదువు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని బిబిహెచ్ కళాశాల ప్రిన్సిపల్ జి.ఆదిలక్ష్మి మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆవులూరి కోటప్ప నాయుడు టిడిపి సభ్యత నమోదు



పొదిలి,మేజర్‌న్యూస్: కంబాల పాడు లో తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులుఆధ్వర్యంలో ఆవులూరి కోటప్ప నాయుడు టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని కోటప్ప నాయుడు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో , తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ బ్యాంక్‌పై భూసేకరణ నివేదిక ఇవ్వాలి: కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: ల్యాండ్ బ్యాంక్ కొరకు భూమిని గుర్తించి తహసిల్దార్లు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ల్యాండ్ బ్యాంక్, స్మశాన భూముల సమస్య, ఎస్టీలకు ఆధార్ నమోదు ప్రక్రియపై రెవెన్యూ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఖాళీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ భూములను అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకోసం ఖాళీ భూములను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా పెట్రోల్ బంకు లు వంటివి రెవెన్యూ ఆధీనంలోనే ఉండేలా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 203.63 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నట్లు ఆర్డీవో పి గ్లోరియా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో 98 ఎకరాలు ఉండగా, చీరాల రెవిన్యూ డివిజన్ పరిధిలో 90.38 ఎకరాల భూమి ఉందని ప్రాథమికంగా నివేదిక అందించారు. పది రోజుల్లో పూర్తి వివరాలను ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఖాళీ భూములు లేవని చెప్పిన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తామన్నారు. ఖాళీ భూములు కనిపిస్తే సంబంధిత మండలాల్లోని రెవెన్యూ అధికారుల నిర్లిప్తపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సర్వే జాగ్రత్తగా చేయాలన్నారు. ఆధార్ కార్డులులేని ఎస్టీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఆధార్ కార్డులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,506 మంది ఎస్టీలు ఆధార్ కార్డులు లేనట్లు గుర్తించా మన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా అందులో 1,311 మందికి ఆధార్ కార్డుల కొరకు నమోదు ప్రక్రియ చేపట్టామ న్నారు. చీరాలలో 418 మందికి, బాపట్లలో 323 మందికి, రేపల్లెలో 570 మందికి నమోదు పూర్తయిం దన్నారు. 255 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని ఇసుక, బుసక, గ్రావెల్ ని ఎస్కవేషన్ యంత్రాలతో తవ్వకాలకి ఎలాం టి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఇసుక తవ్వకాలకు ఎద్దుల బండి, ట్రాక్టర్లకు మాత్రమే అనుమతులు ఇచ్చా మన్నారు. ఉచిత ఇసుక విధానంపై ఆరోపణలు వచ్చిన, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావే శంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవి న్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, మండలాల నుంచి తహసిల్దార్లు, సర్వేయర్లు, తది తరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలసిన మణికేశ్వరం గ్రామస్తులు



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామస్తులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను బుధవారం అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన మణికేశ్వరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలోని కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను గ్రామస్తులు ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో వాసు, గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా, అంజయ్య, బడావలి, మౌలాలి తదితరులు ఉన్నారు.

## 1700 మందికి మహాన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా విఘ్నేశ్వరుడు, గోవిందమాంబ,వీరబ్రహ్మేంద్రస్వామికి పంచామృత అభిషేకాలు, స్వామి వారి అఖండ నామ పారాయణం నిర్వహించారు.గ్రామస్తుల సహకారంతో సుమారు 1700 మందికి మహా అన్న ప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండ్ర శేషాద్రి, దొడ్డా వెంకటరామరావు,సోమా శేషయ్య,కుంటా కృష్ణయ్య,తాండ్ర శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, సూరినేని మురళీకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కీ.శే. దానం సేవలు చిరస్మరణీయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: వివిధ హోదాల్లో రాష్ట్ర ప్రజానీకానికి దివంగత విశ్రాంత ఐఏఎస్ దానం అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ కీ.శే.బొమ్మాజి దానం తృతీయ వర్ధంతి కంభం మండలం పెద్ద నల్లకాల్వ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాంబాబు దానం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన బాసటగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కీర్తన



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అండర్-14 బాలికల కబడ్డీ పోటీలలో పేరలి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని కీర్తన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు యు. అపర్ణ తెలిపారు. పిట్టలవానిపాలెం మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడి పోటీలలో కీర్తన గుంటూరు జిల్లా బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహించి గుంటూరు జిల్లా కబడ్డీ జట్టు మూడో స్థానంలో నిలుపుటకు ముఖ్య భూమిక పోషించి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు పిడి నర్రా తిరుపతిరావు తెలిపారు. పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ ,గ్రామ పెద్దలు జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో కీర్తన రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## స్వర్ణాకృతి'ని ప్రారంభించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన బంగారు, వజ్రాభరణాల రిటైల్ చెయిన్లలో ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్, ఎంతో ప్రత్యేకమైన కొత్త సేకరణ 'స్వర్ణాకృతి'ని షోరూములో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కాగా, మలబార్డ్ మానేజ్మెం ట్ బృందం, స్టోర్ హెడ్, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. భారతదేశం గొప్ప వారసత్వాన్ని సమకాలీన డిజైన్లతో అందంగా సమ్మిళితం చేసి, తయారు చేసిన సున్నితమైన బంగారు ఆభరణాల సేకరణలను ఈ క్లాసిక్ క్యూరేషన్ ప్రదర్శిస్తుంది. అత్యంత నైపుణ్యం కలిగిన హస్తకళా నైపుణ్యం కలిగిన స్వర్ణకారులచే, కళాత్మకత నైపుణ్యం కలబోసి రూపొందించబడిన అద్భుతమైన ఈ సేకరణను, ప్రింట్, టెలివిజన్లో ప్రదర్శిస్తూ, తమ ప్రచారానికి శ్రీకారం చుడుతోంది.

## మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసిన డాక్టర్ కందుల





మార్కాపురం, మేజర్‌న్యూస్: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో సరదాగా పలు అంశాలపై మార్కాపురం శ్రీ కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్ నాగి రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చం నాయుడు, సత్య కుమార్, నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు మాజీ మంత్రులు ఆదినారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కన్నా లక్ష్మి నారాయణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రఘురామ కృష్ణం రాజు, బిటెక్ రవి, పలువురు ఎమ్మెల్యేలు తదితరులను కలిశారు.

## కనుల విందుగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ ప్రాంత వాసుల ఇలవేల్పు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం కార్తీక మాసం చిలుకు ద్వాదశి అంగరంగ వైభవంగా శాశ్వత ఉభయ దాతలు డాక్టర్ చపల్లి కనకదుర్గ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని తెప్పోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారి తెప్పోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు, ఉత్సవ మూర్తులకు ముస్తాబు చేసి వేద మంత్రోచ్ఛరణాల మధ్య తెప్పపై ప్రతిష్టించిన అర్చకులు గాలిగోపురం ఎదురుగా ఉన్న వేణుగోపాలస్వామి గుడి వద్ద ఉన్న పుష్కరిణీలో విహరిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్‌ను పోలీసులు ఏర్పాటు చేశారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు మన బాధ్యత



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి శేషయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పని చేసిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీ లను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశనం హనుమారెడ్డి, దిరిశనం వెంకటేశ్వర రెడ్డి, పెనుమాల బాలయ్య, కంచం గురుస్వామి, మూరక వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మట్టి ట్రాక్టర్లు, ఒక జెసిబి సీజ్




కంభం, మేజర్‌న్యూస్: ఎటువంటి అనుమతులు లేకుండా కొండను తవ్వి అక్రమంగా మట్టిని తోలుతున్న ఐదు ట్రాక్టర్లు ఒక జెసిబిని అదుపులోకి తీసుకున్నట్లు కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు. కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని ఏనుగు కొండను జెసిబితో తవ్విన మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తుండగా తమకు అందిన సమాచారం మేరకు మట్టిని తవ్వుతున్న ఒక జెసిబిని, ఐదు ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకొని మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## బాలల హక్కుల్ని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిది



అద్దంకి, మేజర్‌న్యూస్: బాలల హక్కుల్ని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిడిపిఓ ఏ కృష్ణకుమారి అన్నారు. కొరిసపాడు మండల కేంద్రంమైన సమగ్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ వారోత్సవాలలో భాగంగా "బాల్యవివాహాలు అంతం చేద్దాం"అనే నినాదంతో కూడిన కరపత్రాన్ని సిడిపిఓ ఏ కృష్ణకుమారి చేతుల మీదుగా ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం సమాజంలోని దురాచారానికి దారిద్ర్యానికి ప్రతిరూపమని, ఇది చదువు ఆటపాటలతో గడపవలసిన బాల్యాన్ని కష్టాల జీవితంలోకి తీసుకు వెళుతుందని, భవిష్యత్తు గురించి కలలు కంటూ నేను టీచర్ అవుతా, డాక్టర్ అవుతా అనే కలలను పాడు చేసే పద్ధతే ఈ బాల్య వివాహం అని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ద్వారా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విద్య ప్రతి ఒక్కరికి అందేలాగా, అలాగే బాల బాలికలకు జీవించే హక్కు, రక్షణ హక్కు, వాక్ స్వాతంత్రపు హక్కు, భావ ప్రకటన హక్కులు మరియు ఆస్తి హక్కు కూడా సంక్రమించేలాగా చట్టాలు ఉన్నాయని అన్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు లోపు మగ పిల్లవాడికి 21 సంవత్సరం లోపు ఎలాంటి వివాహం ఆలోచనలు చేయరాదు జరపరాదని తెలుపుతూ సరైన అవగాహన కల్పించాలి. కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్వైజర్లు, తదితరులున్నారు.

## మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలసిన వింజం మధు



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను దాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు వింజం మధు అమరావతిలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుపై కూటమి శ్రేణుల హర్షం



కనిగిరి, మేజర్‌న్యూస్:కనిగిరి ప్రాంతంలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రభుత్వం ఒప్పందం పట్ల కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో బుధవారం రిలయన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వినూత్న రీతిలో లోగో ప్రదర్శన చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్‌లకు ధన్యవాదాలు తెలుపుతూ ప్లే కార్డులు పట్టుకొని టీడీపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టీడీపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. కనిగిరి ప్రాంతంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, కనిగిరి,హెచ్ ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, టీడీపి నాయకులు వివిఆర్ మనోహరరావు, రోషన్ సంధాని, అహ్మద్, ఐవి నారాయణ, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చింతలపూడి తిరుపాలు, అచ్చాల రవి, గోనా ప్రతాప్, వై శ్రీనివాసులు రెడ్డి, దింటకుర్తి సుబ్రహ్మణ్యం, బుల్లా బాలబాబు రిజ్వాన్, కరణం అరుణ, షేక్ వాజిదా, పార్వతి, తులసి తదితరులు ఉన్నారు.

# వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్ట ప్రణాళికలు

**ఒంగోలులో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించాలి**

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని వాయు కాలుష్యం కలిగిన నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. వాటిలో ఒంగోలు నగరం ఒకటని, ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూల కారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవరెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, డిటిసి సుశీల, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, మైన్స్ డిడి రాజశేఖర్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు సందర్శించిన జార్జి ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల



ప్రకాశం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక సందర్శన సాంకేతిక ప్రదర్శనలో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించారు. ఇండస్ట్రియల్ టూర్ ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి ఈ టెక్నికల్ విజిట్ ఉపయోగపడుతుంది అని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు వివరించారు.టెక్నికల్ విసిట్‌లో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టు అధికారి సుదర్శన్ రెడ్డి విద్యార్థులకు డ్యాం నిర్మాణం గురించి పనితీరు గురించి సవివరంగా తెలియజేసారు. ఈ సందర్భంగా అనుమతి మంజూరు చేసిన డ్యాం అధికారులకు ప్రిన్సిపాల్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక సందర్శనను విజయవంతంగా నిర్వహించినందుకు సివిల్ ఇంజనీరింగ్ విభాగంను మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ అదిమూలపు సురేష్, కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, సివిల్ అధ్యాపక సిబ్బంది అనిల్, శ్రీరాములు, రుద్ర శేఖర్ రెడ్డి,మౌనిక కాశయ్య మరియు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా బీచ్‌లో భద్రత పెంపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా చీరాల డి.ఎస్.పి, రూరల్ సీఐ, వేటపాలెం, ఈపురుపాలెం ఎస్సైలు చీరాల సముద్ర తీర ప్రాంతంలో ఉన్న బీచ్లను పరిశీలించి భక్తులకు కావలసిన వసతులు గురించి రెవెన్యూ సిబ్బందితో చర్చించి భక్తుల సేఫ్టీ గురించి బీచ్లలో ఉన్న గజ ఈతగాళ్లకు సూచనలు, సలహాలు ఇచ్చి రిసార్ట్స్ ఓనర్స్‌తో మీటింగ్ ఏర్పాటుచేసి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.

# విద్య ద్వారానే గిరిజనుల అభివృద్ధి సాధ్యం: సిఐ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్య ద్వారానే గిరిజనులు అభివృద్ధి చెందారని అప్పుడే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటారని రెండవ పట్టణ సీఐ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఈతముక్కలలో వెంకటరమణ ఫంక్షన్ హాల్ నందు నేర పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సిఐడి విభాగాధిపతి రవిశంకర్ అయ్యనార్, అధిషనల్ డిజిపి ఆదేశాల మేరకు గిరిజనులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐడి ఎస్ఐ ప్రభాకర్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఒంగోల్ రెండవ పట్టణ సిఐ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఆంధ్రప్రదేశ్లో బాగా అమలవుతున్నాయని తెలిపారు. గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్క విద్యార్థి బడికి వెళ్లాలని చదువు ద్వారానే మన జాతి అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. గిరిజన నాయకులు ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన జాతి మండలంలో ఎక్కువ మంది ఉన్నారని అందరూ బిపిఎల్‌కి లోబడి జీవిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి గిరిజనులకు ప్రత్యేక విద్యను అందించేందుకు కృషి చేయాలని, దానికి తోడ్పాటుగా గిరిజన బిడ్డల తల్లిదండ్రులు సహకరించాలని తెలియజేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే గిరిజన యొక్క భూములను ఆన్లైన్ చేయడానికి కృషి చేయాలని తెలిపారు. సిఐడిసిఐ హజరత్‌బాబు, టూటౌన్‌సిఐ, సిఐడి ఎస్ఐసి హెచ్ ప్రభాకర్, ఎస్సై సుధాకర్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వరకుమార్, ఏటీడబ్ల్యుఓ సుబ్బయ్య, ఎంఈఓ తులసి కుమారి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య, గిరిజన నాయకులు ఇండ్లసాంబశివరావు, తుపాకుల హరిప్రసాద్, ప్రసాద్, పుల్లమ్మ పాల్గొన్నారు.

# కనిగిరి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తూ చిరస్థాయిగా నిలిచేలా పరిశ్రమలను అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి అందులో భాగంగా నియోజకవర్గానికి రిలయన్స్ పరిశ్రమ ఏర్పాటు చేయించిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ అన్నారు. బుధవారం మాధవప్రసాద్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో రిలయన్స్ సంస్థ కంప్రెస్ట్ బయోగ్యాస్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకోవడం ఎమ్మెల్యే ఉగ్ర కృషి పట్టుదలకు నిదర్శనమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మాధవప్రసాద్ అన్నారు.






# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంబిబిఎస్ విద్యార్థులు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ఏడుకొండలరావులు పాల్గొన్నారు. ప్రజలకి సేవ చేసే అరుదైన అవకాశం వైద్య రంగంలో వున్న వారికి ఇచ్చారని ఆమేరకు మంచి వైద్యులుగా రాణించాలని, ప్రజలకి సేవ చేయడమే దేవుని సేవగా భావించాలని ప్రిన్సిపాల్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలని ఆయన కోరారు. ప్రేమ పూర్వక సమాజమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ జమున, అనాటమీ హెచ్‌వోడి డాక్టర్ సుధాకర్ బాబు, ఐఎంఎ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మణి బాబు, ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దైన సేవకులు డాక్టర్ ప్రదీప్ సుందరం ప్రసంగం చేశారు.

## కార్తీకమాసం తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం పురస్కరించుకుని కనిగిరి ఆర్టీసీడిపో నుండి పంచరామక్షేత్రాలు, అరుణాచలం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా ఈనెల 17వ తేది ఆదివారం రాత్రి తొమ్మిది గంటలకు అదేవిధంగా కార్తీకమాసం నాలుగవ సోమవారం సందర్భంగా ఈ నెల 24వ తేది ఆదివారం రాత్రి తొమ్మిది గంటలకు పంచారామ క్షేత్రాలు దర్శించుకుని మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు కనిగిరి చేరునని మనిషికి టిక్కెట్టు ధర రూ.2వేలు చెల్లించాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అదేవిధంగా కార్తీకమాసం నాలుగవ సోమవారం సందర్భంగా ఈనెల 23వతేది శనివారం సాయంత్రం ఎనిమిది గంటలకు 2సూపర్ హైటెక్ బస్సులు నడుపుతున్నట్లు అరుణాచలం యాత్రలో 23వతేది శనివారం సాయంత్రం బయలుదేరి ఆదివారం ఉదయం కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి దేవస్థానాలు దర్శనం చేసుకుని 25వతేది సోమవారం వేకువజామున రెండుగంటలకు అరుణాచలం చేరుకుని గిరిప్రదక్షిణ అనంతరం అదేరోజు తిరుగు ప్రయాణంలో తిరుత్తని సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకుని 26వతేది మంగళవారం కాళహస్తి చేరుకుని దర్శనం అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు కనిగిరి చేరునట్లు అరుణాచలం టికెట్ ధర 2200 రూపాయలు అని 5సంవత్సరాలు దాటిన పిల్లలకు కూడా 2200 రూపాయలు చెల్లించాలని పూర్తివివరములకు కనిగిరి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి.మహేష్ ఫోన్ నెంబర్ 9652260174 సంప్రదించగలరని ఆర్టీసీ అధికారుల సూచనలమేరకు పి.మహేష్, సిఎస్.పురం కంట్రోల్ పాయింట్ వై.నారాయణ తెలిపారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిషోర్



గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో పట్టణానికి చెందిన పెసల వెంకట రమణ,మంజువాణి కుమారుడు . వర ప్రసాద్ లక్ష్మిత అశ్వనిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లా రమేష్ పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కామేపల్లిలో రేషన్ బియ్యం బ్రేక్ అనే శీర్షిక సూర్య దిన పత్రికలో ప్రచు రించడంతో అధికారులు స్పందించి బుధవారం కామేపల్లి గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎన్ఫోర్స్మెంట్ శివరామకృష్ణ తెలిపారు ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రేషన్ బియ్యం వద్దినేని వారి పాలెం గ్రామంలో ఆరు నుంచి 15వ తేదీ వరకు కామేపల్లి గ్రామంలో రేషన్ సరఫరా చేస్తూ ఉండేదని ఎం డి యు ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల రేషన్ బియ్యం కామేపల్లి లో సకాలంలో ఇవ్వలేక పోయామని ఎన్ఫోర్స్మెంట్ డీటీ తెలిపారు. అయితే సూర్య దినపత్రికలో రేషన్ బియ్యంకు బ్రేక్ పడిందని ప్రచురించడంతో అధికారులు స్పందించి బుధవారం 100 కార్డులకు వినియోగదాలకు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ గ్రామంలో 980 కార్డులు ఉన్నాయని ఇప్పుడు 100 కార్డులే పూర్తి అయినట్టు 15వ తేదీ నాటికి పూర్తి అవుతుందా లేదా అనేది అధికారులు తర్జన భజన పడుతున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం ఆ గ్రామ విఆర్ఓ సుమతి ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ఎండిఓ ఆపరేటర్ పై చర్యలు తీసు కుంటాం రేషన్ ప్రక్రియ కామేపల్లిలో సకాలంలో పంచ కుండా నిర్లక్ష్యం వహించినందుకు అతనిపై చర్యలు తీసుకుంటామంటూ ఎన్ఫోర్స్మెంట్ డిటి శివరామకృష్ణ తెలిపారు.

## శివ కుటుంబానికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజరన్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం పడమర యాదవపాలెంకి చెందిన పోతర్లంక శివ మరణించారు .పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహాయ సహకారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 అందజేశారు.ఈ కార్యక్రమం లో కాగిత విజయ రాజు, మద్దిబోయిన బుల్లియ్య, గవిని శ్రీను, ఆవుల కోనయ్య,ఆవుల నాగయ్య,షేక్ జానిభాషా, బాబావాలి,షేక్ సుభాని , జోగి సురేష్, దాసరి రత్నరాజు, సుభాని,షేక్ ఆరిఫ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ




గిద్దలూరు, మేజరన్యూస్: గిద్దలూరు పట్టణంలో ఆ శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల కార్యక్రమాల పోస్టర్స్, పంప్లేట్స్, ఫ్లెక్సీ ఆవిష్కరణ ఎంపీడీవో (ఆర్ .చెన్నారవు)స్టాఫ్ చేతు ల మీదగా ఈ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మం లో ఎన్ ఎం . ప్రసన్న కుమారి గ్రంథపాలకురాలు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషలో జాతీయస్థాయి వెబినార్




రేపల్లే, మేజర్‌న్యూస్: శాస్త్ర సాంకేతికతలో వచ్చిన వినూత్న మార్పులు బోధనలో కూడా రావాలని ఏ.బి.ఆర్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్ర కుమార్ అన్నారు. స్థానిక శ్రీ ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంగ్ల భాషలో జాతీయ స్థాయి వెబినార్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంగ్లీష్ అధ్యాపకులు , టీచర్లు తగిన విధంగా తర్ఫీదు పొంది విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. సమాజంలో ఇంగ్లీష్ భాష నేర్చుకోవటం ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన , కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ నుండి డాక్టర్ ఇ.రామ్ భాస్కర్ రాజు వెబినార్ సదస్సులో ముఖ్య వ్యాఖ్యాతగా వ్యవ హరించి, ఇంగ్లీష్ భాష బోధనలో వస్తున్న నవీన పోకడల ను తెలియజేసారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కృష్ణ విజయ దేవర యూనివర్సిటీ నుండి డాక్టర్ చాంద్ బాషా ఎం. రెండవ వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రాంతీయ భాషలలో ఎంతో సాహిత్యం దాగి ఉందని దానిని అర్థం చేసుకోవ టానికి ఇంగ్లీష్ భాష చాలా సహాయకారిగా ఉంటుందని , విద్యార్థులు సాహిత్యం మీద మక్కువ పెంచుకుంటే , భాష పై పట్టు సాధించవచ్చని తెలియజేసారు. ఈ సదస్సులో , ఇంగ్లీష్ విభాగ అధిపతి కాసుల బాలగురవయ్య మాట్లాడుతూ, దేశంనలు మూలల నుండి ఈ సదస్సుకి పరిశోధక విద్యార్థులు , విద్యావేత్తలు హాజరు అయ్యారని, తద్వారా ఇంగ్లీష్ విద్యలో గల మెళుకువలను తెలుసుకున్నారన్నారు.

## అభివృద్ధి పేరుతో స్మశాన వాటికలో సమాధి తొలిగింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో హిందూ స్మశాన వాటికలో ఎస్టీ గిరిజన ఎరుకుల కులానికి చెందిన నల్లకండ్ల ఏకలవ్య తండ్రి సమాధిని త్రవ్వేసిన వైనం వెలుగు చూసింది.ఈ సందర్భంగా నల్లకండ్ల ఏకలవ్య కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు,దళిత ఐక్య వేదిక రాష్ట్రాధ్యక్షులు మాచవరపు జూలియన్లు మీడియాతో మాట్లాడుతూ కొత్తపేటలో ఉన్న ఈ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పేరుతో ఆధునీకరణ చేస్తున్నారని తెలిసిందని అంతవరకూ బాగానే ఉంది, కానీ ఎన్నో ఏళ్లుగా కొత్తపేట గ్రామంలో సుపరిచితులైన నల్లకండ్ల ఏకలవ్య తండ్రి సమాధిని త్రవ్వి ఎముకలను బయటకు తీశారు.ఇది చాలా దారుణమైన ఘటన. కులాలు,మతాలు మధ్య వైషమ్యాలు వచ్చే ప్రమాదం ఉంది.ఈ విషయంపై సంబంధిత అధికారులకు, శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య దృష్టికి తీసుకువెళ్లామని ఇది చాలా దారుణం అయిన విషయంగా భావిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు సమస్యలు తలెత్తకుండా సహకరించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పేర్లరత్నం, మాచవరపు జూలియన్, చుండూరు వాసు,మేరిగ రమేష్ బాబు,నల్లకండ్ల ఏకలవ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆపార్ ఐడి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఆపార్ ఐడి పొందాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం అన్నారు. యాజలి లో జరుగుతున్న ఆపార్ ఐడి సెంటర్ ను ఆయన పరిశీలించారు కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరుగుతున్న ఆపార్ ఐడి కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఓ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులకు దేశ వ్యాప్తంగా ఈ ఆపార్ ఐడి ప్రక్రియ కొనసాగుతుందన్నారు.విద్యార్థుల ట్రాక్ రికార్డ్ నమోదు అవ్వడమే కాకుండా వారికి సంబంధించిన ప్రతి సర్టిఫికెట్ ఈ ఆపార్ ఐడి లో ఉంటుందన్నారు.దేశంలో ఎక్కడికి వెళ్లి విద్యార్థుల ఆపార్ ఐడి ఓపెన్ చేస్తే దానిలో వారి వివరాలు తెలుస్తాయని ఇది ఎంతో ఉపయోగమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పారదర్శంగా నిర్వహించాలి: అన్నమ్మ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో గత రెండు రోజుల నుండి సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ బుధవారం పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆమె మండలంలోని పీ. రాళ్లపల్లి, మరపగుంట్ల, పందువ తదితర పంచాయతీల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు సర్వేలో ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా ఎక్కడ కూడా పొరపాట్లకు తావివ్వకుండా సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు సర్వేను పూర్తి చేసేందుకు సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికల ఆక్రమణలపై వినతిపత్రం అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముండ్లపాడు గ్రామంలో జరిగిన గ్రామసభలో ముండ్లపాడు తెలుగుదేశం పార్టీ యువనా యకుడు కురుకుంద సాంబశివ నాయుడు మరియు గ్రామస్థులు కలిసి ముండ్లపాడు, బురుజుపల్లె వెంకటాపురం గ్రామాల్లో ఉన్న హిందూ స్మశాన వాటికలు దురాక్రమణకు గురయ్యాయని, వెంటనే దురాక్రమణలను తొలగించి ఆక్రమనదారులపై చర్యలు తీసుకోవాలని గిద్దలూరు తహసీల్దార్ యం. ఆంజనేయరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రేపే ప్రజా నాయకుడు బిర్సా జయంతి: ప్రకాష్‌రావ్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమ రయోధుడు గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండాకు నివాళిగా ప్రధాన మంత్రి జన్ జాతీయ గౌరవ్ దివాస్ 2024 ను నవంబర్ 15 న బాపట్ల జిల్లా కలెక్టరేట్ ప్రజా సమస్య పరిష్కార వేదిక మందిరము నందు జరుగునని ఈ కార్యక్రమమునకు ప్రజలు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు జిల్లా ఎస్టి సంక్షేమ సాధికారత అధికారి బి ప్రకాష్ రావు.

## బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎడవల్లి బాలును నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు నరవ సర్పంచ్ బండి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఆదేశాల మేరకు ఎడవల్లి బాలును నియమించి నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధన బోయిన అరుణకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సంతోషం, సుభిక్షంగా ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజలంతా సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని దేవాలయ అర్చక స్వామి బృందావనం శ్రీనుబాబు అన్నారు.కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ భునీల సమేత జనార్ధనస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా కల్యాణం,సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.అనంతరం కార్తీక వన సమారాధన పురస్కరించుకుని వన భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసా చార్యులు ,పెనుమెత్స పార్వతమ్మ పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి డొక్కాను నియమించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ గా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదను నియమించాలని నేషనల్ కోఆర్డినేటర్ మాదిగ ఎంప్లాయిస్ ఇన్ఫర్మేషన్ సెల్, వ్యవస్థాపకులు యాక్టు మాజీ ఇంచార్జి ఎమ్మార్పీఎస్ తెనాలి అన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు




నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలోనే డాక్టర్ వైయస్సార్ స్మారక శాఖ గ్రంథాలయంలో 14 నుండి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడతాయని శాఖ గ్రంథాలయ అధికారిణి నాళం విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ 14 న గ్రంథాలయ వారోత్సవం ప్రారంభం 15 నుండి 19 వరకు విద్యార్థులకు అనేక రకాల పోటీలు నిర్వహించి 20న గ్రంథాలయం ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రదర్శన ఉంటాయన్నారు.



## 17వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

దర్శి మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 17 వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించారు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య వార్డులో ప్రజల అవసరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు పలువురు మహిళలు తమకు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని ఆయనను కోరగా వెంటనే మంచినీటి కులాలు ఏర్పాటు చేసే విధంగా చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఆదేశాలను అందించారు.అలానే వార్డు సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని కూడా వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఇందులో భాగంగా దర్శి నగర పంచాయతీ కమిషనర్ వై మహేశ్వరరావు ఏఈ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్స్ వలిబాబు, దినకర్, మాజీ వార్డ్‌మెంబర్ ఖాసిం పాల్గొన్నారు.

## కటకానిపల్లి, చింతల అగ్రహారాలలో ఫీవర్ సర్వే

పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: దోర్నాల మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని కటకాని పల్లి, చింతల అగ్రహారం గ్రామాలలో ఫీవర్ సర్వే, సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. రమేష్‌బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ.. గ్రామాలలో ఫీవర్ సర్వే, సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి పారాసెటమాల్ టాబ్లెట్స్ ఇంటింటికి తిరిగి పంచారు. ఈ సీజన్లో వచ్చు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకట లక్ష్మి, ఆశాలు రాజేశ్వరి, సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు శాఖా గ్రంథాలయం దోర్నాలలో ఈనెల 14వ తేదీ నుండి 20వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తేదీ 14. 11. 20 24.న బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయంలో ఉదయము 10 గంటలకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని కార్యక్రమాలు, జెండా ఆవిష్కరణ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించబడునని గ్రంథ పాలకుడు దొండపాటి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములలో పోటీలలో ఎక్కువ మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావలసిందిగా ఆయన కోరారు.



## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్లమూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల యందు స్వర్గీయ మార్తుల బాలరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు వెంకారెడ్డి, తిరుపతిరెడ్డి పాఠశాల విద్యార్థులకు ప్యాట్స్, పెన్స్, పెన్సిల్లు, స్కేలు తదితర పరికరములను రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి తరుపున బహుకరించారు. ఈ కార్యక్రమానికి స్కూలు హెడ్‌మాస్టర్ టి.ఎల్.కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు కడవా రామకృష్ణ, సెక్రెటరీ కే.వీ సుధాకర్, మాజీ ప్రెసిడెంట్ సెక్రటరీలు పోకూరి రామకృష్ణారెడ్డి, మన్నం నాగరాజు, వీరారెడ్డి మాస్టారు, పరంకుశం శ్రీనివాసమూర్తి, మార్తుల తిరుపతిరెడ్డి, వెంకారెడ్డి, నాగెళ్ళ సత్యం, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు శిద్దా సుధాకర్ అభివృద్ధి కమిటీ సభ్యులు వనిపెంట పిచ్చిరెడ్డి, పెమ్మా నర్సింహారావు, వనిపెంట శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు

# హిందువుల దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పగించాలి

**హైందవ శంఖారావం కరపత్రం ఆవిష్కరణ**



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నెహ్రూ బజార్లో గల శ్రీసాయి కళ్యాణమండపం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ హిందూ దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్ప చెప్పాలని, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం చుట్టూ పక్కల అనేక గ్రామాల్లో దేవాలయ ఆస్థులు అన్యాక్రాంతం అయి ఉన్నాయని దేవాలయాలు ధూప దీప నైవేద్యాలు కూడా నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని, దేవాలయాల పరిసరాలలో దుకాణాలు హిందువులకి అప్పజెప్పాలి ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయ ప్రమేయం లేని హిందూ భక్తులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కన్వీనర్ పుల్లయ్య విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి వీర రావు బిజెపి నాయకులు పివి కృష్ణారావు, రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి, మానవత జిల్లా కన్వీనర్ గుంటకల్ వనజాక్షి పట్టణం బిజెపి మహిళ అధ్యక్షురాలు మిరియాల వాసుప్రియ.తంగిరాల కిషోర్ రెడ్డి జె రామ గోపాల్ దశరథ రామిరెడ్డి తంగిరాల పద్మావతి భీమన బోయిన నారాయణ చింతగుంట రామాంజనేయులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు పెరుగుతున్న ప్రజా మద్దతు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిల్లపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పునర్ నిర్మించాలని గత 12 రోజులు గా నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం రిలే నిరాహార దీక్షను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ర్యాలీ నిర్వహించాలని పలువురు నాయకులు తీర్మానించారు. ఈ కారణం చేత నాయకులు గ్రామస్తులు ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించబోయే ముందే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట మాజీ సర్పంచ్, చుండూరు వాసు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పోరాటం చేస్తున్న చెరుకూరి రాంబాబుకు అభినందనలు తెలిపారు. మాజీ సర్పంచ్, బీసీ నాయకులు అయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే వైద్యశాల నిర్మాణం తప్పనిసరిగా జరగాలని, అధికారులు నాయకులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు ఉటుకూరి వెంకటేశ్వర్లు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, పందిళ్ళపల్లి మాజీ సర్పంచ్ కొండపల్లి స్థానక నిరంజన్ బాబు, మాజీ ఉపసర్పంచ్ పోలకం చంద్రశేఖర్, పందిళ్ళపల్లి మాజీ సర్పంచ్ గౌరాబత్తుని శ్రీనివాసరావు, ఓరుగంటి రెడ్డి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బక్కా జయరామి రెడ్డి, నక్కల అర్జున్ రావు, చేనేత నాయకులు సాధు రాఘవరావు, చేనేత జన సమైక్య నాయకులు దేవన హేమ సుందరరావు, నాచక వెంకట సుబ్బారావు, సాదు వెంకటేశ్వర్లు, దేవన మధుసూదనరావు, జ్యోతిర్మయి దేవాంగ సమితి వైస్ ప్రెసిడెంట్ బీరక పరమేశ్వరరావు, సభ్యులు కర్ణ కృష్ణమోహన్, పృధ్వి మురళి, గ్రామస్తులు బార్లపూడి రమేష్ బాబు, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఆమంచి వాసు, బసివి రెడ్డి వరదరాజులు, గోవన బ్రహ్మయ్య, కోలా చంద్ర, గనిపిశెట్టి శ్రీనివాసరావు, ఆమంచి సుబ్రమణ్యం (రంగా), నరహరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాలోత్సవాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన బంగారు బాలోత్సవాల కార్యక్రమం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నవంబర్ 14 గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో వి. వసంతరావునాయక్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల హక్కుల గురించి అలాగే పాఠశాల వెళ్లకుండా మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థుల గురించి బాలల భవిష్యత్ గురించి వివరించి చెప్పాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క గ్రామంలో నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి శ్రీనివాసులు, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ సామ్యూల్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ 20వ మహాసభలను జయప్రదం చేయండి

దర్శి మేజర్‌న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 20వ జిల్లా మహాసభలు పొదిలిలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి కోరారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మహాసభల కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల మీద ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కే.శివారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామాంజి యాదవ్ మాట్లాడుతూ పొదిలిలో జరిగే ఏవైఎస్ఎఫ్ జిల్లా మహాసభలకు దర్శి నుండి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మహాసభ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ దర్శి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే.సురేంద్ర, జి.స్టాలిన్, నాయకులు చంద్రశేఖర్, శ్రీను, జోయల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన సిడిపిఓ



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి ఎస్సీ కాలనీలో అంగన్వాడి కేంద్రాన్ని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మల్లేశ్వరి బుధవారం సందర్శించారు. ఈ పాఠశాలలో ఏడు మంది పిల్లలు గాను ఇద్దరు పిల్లలు ఉండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కేంద్రంలో పిల్లల సంఖ్య తగ్గటం గల కారణాలు ఏమిటని కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు సూపర్వైజర్ పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం అని ఆమె తెలిపారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచకపోతే పోస్టులు ఉండటం కష్టమని సిడిపిఓ హెచ్చరించారు.

## నేటి నుండి బంగారు బాల్యం, బాలోత్సవాలు
### తహశీల్దార్ మంజునాధరెడ్డి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ఈనెల 14వతేది గురువారం బాలలదొనోత్సవం పురస్కరించుకుని జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాల్యం బంగారు బాలోత్సవాలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించనున్నట్లు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి తెలిపారు. బుధవారం తహశీల్దార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ బంగారు బాలలను తీర్చిదిద్ది సమాజానికి మంచిపౌరులను అందించాలని జిల్లాకలెక్టర్ సూచించినట్లు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు చిత్రలేఖనం వ్యాసరచన వకృత్వపోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## ఆశ్రమంలో అన్నదానం



దర్శి,మేజర్‌న్యూస్: పూసల తిరుపతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయి బాబా వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. వృద్ధులకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు పూసల సంజీవయ్య, కుమారులు హనుమంతరావు, పవన్ బాబు, కుమార్తె అంజమ్మ, వెంకట నరసయ్య, నిర్వాహకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన దేవాలయం

దర్శి, మేజర్‌న్యూస్: హరిహర సుత అయ్యప్ప స్వామి నామ స్మరణతో దేవాలయం పరిసర ప్రాంతం మారు మోగింది. దర్శిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మాల దారణ చేసిన స్వాములు 41 రోజులు దీక్ష పూర్తి చేసుకొని బుధవారం ఇరుముడి కట్టించుకొన్నారు.ఈసందర్భంగా దేవాలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వామి పాటలతో మారు మోగింది. బంధువులు, స్నేహితులు దేవాలయం ప్రాంగణం నిండిపోయింది. ఇరుముడి కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగ సిబ్బందికి న్యాయం చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని 108 ఉద్యోగ సిబ్బందికి న్యాయం చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ అన్సరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సురేష్ కుమార్‌కు జిల్లాలోని 108 ఉద్యోగస్తుల సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో 10 డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని 108 ఉద్యోగ సిబ్బంది జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ లకు వినతి పత్రం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో 108 ప్రకాశం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దర్గా మస్తాన్‌వలి, ప్రధానకార్యదర్శి గాలిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.భాస్కర్, కోశాధికారి కె.ఆదాం నాలుగు డివిజన్ల 108 ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా ముగిసిన మినీ బ్యాడ్మింటన్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు లార్డ్ కృష్ణ ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-11 బాల బాలికల మినీ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠ భరితంగా ముగిశాయి. చిన్నారులు నువ్వా నేనా అన్నట్లు చిచ్చర పిడుగుల్లా పోటీపడ్డారు. చిన్నారుల అద్వితీయ ప్రదర్శన ప్రేక్షకులను అబ్బుర పరిచింది. బాల బాలికలు పదునైన షాట్స్,స్మాష్ లతో తమ ప్రతిభను చాటారు.ముఖ్యంగా బాలికలు బ్యాట్‌తో నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడాభిమానుల మన్ననలు పొందారు. చివరి రోజు ఉదయం సెమీ ఫైనల్స్ తరువాత ఫైనల్స్ హెూరాహెూరీగా జరిగాయి. అండర్ 11 బాలుర సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ లో అనంతపురానికి చెందిన ఏ.హర్షిత్, విశాఖపట్నంకు చెందిన కే.మోజెష్‌పై విజయం సాధించారు. అండర్ 11 బాలికల సింగిల్ ఫైనల్ మ్యాచ్‌లో కాకినాడకు చెందిన కియా, ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్.కే రబియాపై విజయం సాధించారు. బాయ్స్ డబుల్స్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్.కే ఆఫన్, ఎస్.కే యాశీర్, ఈస్ట్ గోదావరికి చెందిన శ్రీరామ్ సహంత్, కే కార్తీక్




సూర్యరాయ్ విజయం సాధించారు. బాలికల డబుల్స్ ఫైనల్ మ్యాచ్‌లో విశాఖపట్నంకు చెందిన ఎలియన్ ప్రియాంక్, శ్రీ ప్రవ్య, ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్ కే రబియా, కాకినాడకు చెందిన కే.అధ్యపై విజయం సాధించారు మూడు రోజుల పాటు క్రీడాభిమానులు సందడితో లార్డ్ కృష్ణ స్టేడియంలో పండగ వాతావరణ నెలకొంది. చిన్నారుల కళ్ళు చెదిరే షాట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. పోటీలను తిలకించడానికి క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన రన్నర్స్, విన్నర్స్‌కు లార్డ్‌కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి చైర్మన్ శిద్దా సుధీర్‌కుమార్. అభినందనలు తెలిపారు. విన్నర్స్, రన్నర్స్‌కు అకాడమి ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ ట్రోఫిలతో పాటు ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సర్టిఫికేట్స్ నగదు బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా అద్దంకి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో అండర్ 11బాల బాలికల మినీ బ్యాడ్మింటన్ పోటీలు లార్డ్ కృష్ణ అకాడమిలో నిర్వహించడం చాలా సంతోషంగా వుందని, పోటీలలో పాల్గొన్న చిన్నారులకు, తల్లి తండ్రులకు, క్రీడాభిమానులు, కోచ్‌లకు, అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. మున్ముందు మరిన్ని జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు లార్డ్ కృష్ణ అకాడమి లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేందుకు విదేశీ కోచ్ లను ఏర్పాటు చేశామని, ఔత్సాహిక క్రీడాకారులు బ్యాడ్మింటన్ శిక్షణ ఇచ్చి వారిని ఉత్తమ బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యత లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ కార్యదర్శి విజయ కృష్ణ, ప్రణ్య ప్రాపర్టీ అధినేత పత్తిపాటి ప్రసాద్, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి కార్యవర్గ సభ్యులు రఘుబాబు, దండు శ్రీనివాసరావు, కోడె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌తో ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తుకు అడుగులు

**మొదటి పేజీ తరువాయి**

విజన్ డాక్యుమెంట్‌తో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు ఆశల కనుగుణంగా ఉందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి గత వైసిపి పాలనకు ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని అసెంబ్లీ వేదికగా వివరించారు. ఆయన మాటల్లో... 2024 25 సంవత్సరాలకు సంబంధించి బడ్జెట్‌ని ఎంతో సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బడ్జెట్ పెట్టినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం అస్తవ్యస్త నిర్ణయాలు నిర్వహణ వలన బడ్జెట్ లెక్కల మీద ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో 2014లో 18 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో, రాజధాని లేని, అధికారులు ఎక్కడి నుంచి పనిచేస్తారో తెలియని పరిస్థితులు ఉన్న రోజుల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి ఐదేళ్లలో అంకితభావంతో రాష్ట్ర శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.

అందులో భాగంగా అమరావతి నిర్మాణం, పోలవరం పనులు పురోగతి, ప్రతి అంశంలో ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత ఆరోజు 2014- 19 కాలంలో ఉందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు విపరీతమైన అబద్ధాలు, మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చి ఆర్థిక వ్యవస్థని పూర్తిగా అస్తవ్యస్తత్వం చేసిందన్నారు. రాష్ట్ర వనరులు, రాష్ట్రానికి వచ్చే బకాయిలు తప్పుదోవ పట్టించడంలో లోప భూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టారన్నారు. పరిమితికి మించి అధిక వడ్డీకి బకాయిలను అప్పు తీసుకువచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. దాదాపు పది లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయడమే కాకుండా కేంద్ర ప్రయోజత పథకాలను నిధులు, గ్రామాలలో పంచాయతీ నిధులను కూడా దారి మళ్ళించి స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. యూసీలు ప్రభుత్వానికి అందించకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం మీద చిన్నచూపు చూసే విధంగా పరిపాల కొనసాగించారన్నారు. పది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగులకి చెల్లించాల్సిన బకాయిలను కూడా చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టారన్నారు. గత ప్రభుత్వంలో లక్ష కోట్లకు పైగా చెల్లించవలసిన బకాయిలు ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్తమైన పరిస్థితిని సర్దిద్దగలిగే సమర్థత కేవలం చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని ప్రజల విశ్వవించడం ద్వారా నూతన ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమైందన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గడిచిన 150 రోజుల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందన్నారు. పారదర్శక పాలన అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అధోగతి పాలు చేసిందన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఫామ్ మెకనైజేషన్ బడ్జెట్ కానీ డ్రిప్ ఇరిగేషన్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి సబ్సిడీ కూడా కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కీముని పూర్తిగా రద్దు చేసిందన్నారు. మైక్రో న్యూట్రిషన్ను ఎత్తివేసారన్నారు. కేవలం బటన్లు నొక్కటం ద్వారా పరిపాలన సాగించారన్నారు. కానీ ఈరోజు మళ్లీ ఆ పథకాలన్నీ కూడా పునర్జీవం పొందేలా రైతాంగానికి బ్రహ్మాండంగా 43 వేల కోట్లలతో మొదటి రోజు అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 65 వేల కోట్ల రూపాయలు తో బయో సిఎన్జి ప్లాంటును నెలకొల్పటానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 500 ప్లాంట్లను 65 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిలతో రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు . మార్చి, ఏప్రిల్‌లో న్యూజిలాండ్ ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తానని చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్లో తయారైన కియా కార్లు న్యూజిలాండ్‌లో తిరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు ఆశలకనుగొనంగా ఉందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

## వారం రోజుల పాటు 'బంగారు బాలోత్సవాలు'

### జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులు, స్వేచ్ఛపై అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 14వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా వారం రోజుల పాటు 'బంగారు బాల్యం' కార్యక్రమం క్రింద 'బంగారు బాలోత్సవాలు' నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ వారోత్సవాల నిర్వహణ, భాగస్వామ్యం, ఏర్పాట్లపై బుధవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం రోజుల పాటు బంగారు బాల్యానికి శ్రీకారం బాలోత్సవాలతో ప్రారంభం, మన హక్కులు తెలుసుకుందాం, మన కోసం మనం, మా పిల్లలు - మా బాధ్యత, సదా బాలల సేవలో, మా కళలు-మా స్వప్నాలు, చేయి చేయి కలుపుదాం- బంగారు బాల్యాన్ని అందిద్దాం. అనే ఇతివృత్తాలతో ప్రత్యేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ ర్యాలీలు, కమ్యూనిటీ మీటింగ్స్, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలల హక్కులు, వాటి పరిరక్షణకు ఉన్న చట్టాలు, ప్రభుత్వ పథకాలు, వాటిని పొందేందుకు అర్హతలు, తదితర అంశాలపై విస్తృత స్థాయిలో సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి పోటీలలో విజేతలకు జిల్లా స్థాయిలోనూ పోటీలు నిర్వహించి ఈ నెల 20వ తేదీన ఒంగోలులోని మినీ స్టేడియంలో ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. విజేతలైన విద్యార్థులతో పాటు ఆయా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న అధికారులకు కూడా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పేదరికం ఆంధ్రప్రదేశ్ అవతరించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యావంతమైన. ఆరోగ్యకరమైన, బాల్య వివాహ రహితమైన, బాల కార్మిక రహితమైన ప్రకాశం జిల్లా కూడా ఆవిష్కృతమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి డివిజన్లోనూ ఒక మండలాన్ని ఎంపిక చేసి అందులోని గ్రామాలన్నీ వైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలుగా మార్పు చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఈ దిశగా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి.ఆర్.ఓ బి. చినఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి మాధురి, డి.ఈ.ఓ కిరణ్ కుమార్, మెప్మా పి.డి రవికుమార్, డి.ఆర్.డి.ఏ పి.డి వసుంధర, డి.ఎం హెచ్.ఓ సురేష్ కుమార్, డి.సి హెచ్.ఎస్ సూరిబాబు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, జడ్పీ సి.ఈ.ఓ చిరంజీవి, బి.సి సంక్షేమ అధికారి అంజల, రిమ్స్ సూపరింటెండెంట్ జమున, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఘాట్ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవుల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సాయంత్రం నుంచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు గంటల తరబడి ఘాట్ మార్గంలోనే అవస్థలు పడ్డారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నల్లమల్ల అడవుల్లో ఘాట్ రోడ్‌లో వాహనం మార్జిన్ దిగిపోవడం కారణమని తెలుస్తోంది. భారీ వాహనాలు అటు ఇటు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయాయి. శ్రీశైలంకు వెళ్లే ప్రయాణికులతో పాటు గుంటూరు. విజయవాడ దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

## నేడు, రేపు మాగుంట రాఘవరెడ్డి పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 14, 15వ తేదీల్లో యువ నేత మాగుంట రాఘవరెడ్డి పర్యటన వివరాలను కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 14వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయం లో మాగుంట అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటారు. 15వ తేదీన ఉదయం 10.30 గంటలకు త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి శ్రీమత్ బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయంలో జరుగు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30 నుంచి సాయంత్రం 5:30 వరకు మార్కాపురంలోని మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## పొలం పిలుస్తుంది



జరుగుమల్లి, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని పైడిపాడు అక్కుచెరుపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు పంటలో మల్లె సమస్య ఎక్కువగా వస్తుందని దీని నివారణకు ఎకరానికి 200 కిలోల వేప చెక్క దిక్కులో వేసుకోవాలని సూచించారు అలాగే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రకాశం జిల్లాలో ఆరు రకాల పంటలకు బీమా వర్తిస్తుందని ఆయా పంటలకు ప్రీమియం వివరాలు వివరించడం జరిగిందన్నారు. వరి నాట్లు వేసిన తరువాత పై పాటుగా సూటి ఎరువులను మాత్రమే వేసుకోవాలని అంతేగాని మిశ్రమ విలువలను వేసుకోరాదని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి శ్రీలేఖ పశుసంవర్ధక శాఖ సహాయకులు శేఖర్ పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల పురస్కరించుకొని అద్దంకి శాఖ గ్రంథాలయం నందు ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు చుండూరు సుగుణ రావు తెలిపారు. 14వ తేదీ గురువారం బాలల దినోత్సవ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. 15వ తేదీ శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16వ తేదీ శనివారం గ్రంథాలయ ఉద్యమములో పాల్గొన ప్రముఖులు డా ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐ.ఎన్.జి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుట, 17వ తేదీ ఆదివారం కవి సమ్మేళనం సెమినార్లు రచయితల సందేశాలు, 18వ తేదీ సోమవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాస రచన, వకృత్వ, క్విజ్ మరియు క్రీడల పోటీలు, 19వ తేదీ మంగళవారం మహిళలకు రంగవల్లి,అల్లికలు వంటి వివిధ కార్యక్రమములలో పోటీలునిర్వహించుట, 20వ తేదీ బుధవారం డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనము (వి లవ్ రీడింగ్) తో వారోత్సవాల ముగింపు జరుగుతున్నన్నారు.

## విద్యార్థులు న్యాయం-చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం చదివి ఆచారాలు ఉంచుకోవాలని ప్రముఖ న్యాయవాది మునిపల్లి సుబ్బయ్య సూచించారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిపల్లి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టం న్యాయం పట్ల అవగాహన కలిగి ముందుకు సాగాలని తద్వారా సమాజంలోని గుర్తించి వాటిని పరిష్కారం చేయడానికి కూడా విద్యార్థులకు అనుభవం పెరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి. రవి చంద్ర కుమార్, కళాశాల ఎన్. ఎస్.ఏజ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం. దాసు అధ్యాపకులు బి. కోటేశ్వరరావు, డాక్టర్ వి.వి. రవీంద్ర, డాక్టర్ మురళి, ఎం. బీమయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ బ్రోచర్ ఆవిష్కరణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయము నందు ఈనెల 14 నుండి 20 వరకు జరుగు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ స్థానిక పంచాయతీ కార్యాలయం నందు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మద్దిరాల వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, స్థానిక శాఖ గ్రంథాలయం నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు పాల్గొన్నారు.

# పేదల నివాస స్థలాలకు సీపీఐ పోరాటం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఓటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలని బాపట్ల మండలం చుండూరు పల్లి గ్రామం లో పర్యటించారు. గత 20 సంవత్సరాలుగా నివసిస్తున్న యానాదుల కాలనీలో ప్రభుత్వాలు ఎటువంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదని వాళ్లు నివసించే గృహాలు కాయ కష్టం చేసుకుని వాళ్లే నిర్మించుకున్నారని వారి పిల్లలు పెళ్లిళ్లైనా అదే ఇంట్లో నివాసం ఉంటున్నారని ఓట్ల వరకే పరిమితమైన సంఖ్య గణనీయంగా పెరిగింది కానీ వారికి గృహాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్డీ భాగ్య శ్రీధర్. ఎన్నికల అప్పుడు గుర్తుకు వచ్చే గ్రామం చుండూరు పల్లి అని తెలియజేశారు. నాయకులు ఎన్నికల అనంతరం ఆ గ్రామం వైపు చూడరని తెలిపారు. ఆ గ్రామంలో ఇల్లు లేని పేదలకు వ్యక్తిగత అప్లికేషన్లు వితరణ చేసి పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు నివాసి స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బి కే ఎం యు) పిలుపుమేరకు నవంబర్ 18న అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద జరుగు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బాపట్ల నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో నివసిస్తున్న వ్యవసాయ కార్మికులకు మౌలిక వసతులు కల్పించేంతవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏట్రా శ్రీనివాసులు, ముత్యాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీపీఎంపార్టీ మండల మహాసభ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సిపియం మండల మహాసభ బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా సిపియం రాష్ట్ర కంట్రోల్ కమీషన్ జాలాఅంజయ్య, జిల్లాకార్యదర్శి సయ్యద్ హనీఫ్, నాయకులు జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జాలాఅంజయ్య, సయ్యద్ హనీఫ్, పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలమధ్య చిచ్చుపెడుతున్నారని అదేవిధంగా విద్య,వైద్య రంగాలను వ్యాపారంగా మార్చి ప్రైవేటు రంగం చేస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినా తగ్గించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా విస్మరించారని యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు కృషిచేయడం లేదని వెంటనే ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు సిపియం నాయకులు అన్నారు. ఈసందర్భంగా సిపియం పార్టీని.బలోపేతం చేసి ఉద్యమాలను ఉదృతంగా నిర్వహించి ప్రజలకు మేలు కలిగేలా కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జాలా అంజయ్య, సయ్యద్ హనీఫ్,యం. రమేష్,ఊసావెంకటేశ్వర్లు,కె. మాల్యాద్రి, యస్.తిరుపతిరెడ్డి, ఊసారాజ్యలక్ష్మి,బి. యేసురత్నం,డి.తిరపతయ్య,పలువురు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు




కంభం, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం కంభం మండలంలోని గౌతమ్ జూనియర్ కాలేజ్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హ్యాండ్సఫ్ కంప్రెషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్ఐవి గురించి అనే అవగాహన కార్యక్రమంనకు ప్రాజెక్ట్ మేనేజర్ విజయ కుమారి అధ్యక్షత వహించడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టీచర్స్ హాజరయ్యారు. ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా వ్యాపిస్తుంది సురక్షితం కానీ లైంగిక సంబంధాల వలన కలుషితమైన సూదులు సిరంజీల ద్వారా కలుషితమైన రక్తమార్పిడి ద్వారా హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుంది అని అన్నారు. హెచ్ఐవి వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై తగు జాగ్రత్తలు చెప్పారు. 2017 యాక్ట్ , ఏఆర్టి మందుల గురించి క్షయ వ్యాధుల గురించి తెలియచేశారు. ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, టీచర్స్, హెచ్ ఓ సి సిబ్బంది ఓ అర్ డబ్ల్యు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: వరిలో అగ్గి తెగులు పట్ల రైతులు అప్రమత్తం గా ఉండాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని కలవకూరు మరియు సింగరకొండపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అగ్గి తెగులుకు మరియు రసం పీల్చు పురుగుల కు అనుకూలం గా ఉన్నదని అగ్గితె గులు రాత్రి ఉష్ణగ్రతలు తక్కువగా ఉండి చల్లని గాలులు వీచే సమయం లో ఉధృతి ఎక్కువగా వస్తుంది అని తెలిపా రు. దీని నివారణ కొరకు ట్రైసైక్లోజోల్ 160 గ్రా ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. రసం పీల్చు పురుగుల నివారణకు వేపనూనె పిచికారీ చేసుకోవాలని సూచించారు. వరి, మొక్కజొన్న, శనగ సాగు చేసిన రైతులు పంటల భీమా చేయించుకోవాలని సూచించారు. పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. వ్యవసా య సహాయకులు మస్తాన్ రావు, సాయిబాబు, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 40 అర్జీలు



జరుగు మల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో భూ సమస్యలు అధి కంగా ఉండటంతో ఆ సమస్య పరిష్కారం మార్గం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు మండల తాసిల్దార్ బి జనార్ధన్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం ఆ గ్రామ వీఆర్వో మల్లికా ర్జున ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సదస్సుకు 40 అర్జీలు వచ్చి నాయని వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కార మార్గంలో చూపెడతామని భూ సమస్యలు పరిష్కారం కోసమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని ఎమ్మార్వో తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వేరు వై బాబురావు మాలాద్రి పాల్గొన్నారు.

## రోడ్డుకు పడిన గుంటలు పూడ్చరా



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నుంచి వరహపురం వెళ్లే రోడ్డు మార్గంలో భారీ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు అంతరాయం గా మారింది.వేమూరు నుంచి వరహాపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి లో వేబ్రిడ్జి పక్కన పంట పొలాల నుంచి వచ్చే మురుగును భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ లో కలిపే కల్వర్టు వద్ద రోడ్డుకు రెండు ప్రక్కల కల్వర్టు కుంగి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడింది. నిత్యం ఈ రోడ్డు నుంచి వరాహపురం,కుచ్చెళ్ళపాడుకు వాహన రాకపోకలు నిత్యం జరుగుతూ ఉంటాయి. అధికారులు తక్షణం స్పందించి రోడ్డు మార్గంలో ఏర్పడిన గుంతలను పూడ్చాలని వారు విన్నవించుకుంటున్నారు.

## విద్యుత్ స్తంభాలు వరిగిపోతున్న పట్టించుకోరా!



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: విద్యుత్ స్తంభాలు వరిగిపోతున్న పట్టించుకునే నాధుడే లేడని మండలంలోని పల్లికోన గ్రామానికి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. వారు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సమీపంలో,మరో ప్రాంతంలో పలు స్తంభాలు వరిగి భయానకంగా తయారయ్యాయని గ్రామ మాజీ సర్పంచ్ రాయన ప్రసాద రావు కూడా విలేకరులకు తెలిపారు.ఈ విషయాన్ని విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ తుంగ శ్రీనివాసరావుకు పలుమార్లు చెప్పిన స్పందన కరువైందన్నారు.ఏదిఏమైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణం స్పందించి స్తంభాలకు మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.

## అసెంబ్లీనా ఇడుపులపాయ గెస్ట్ హౌసా!

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పులివెందుల శాసనసభా నియోజకవర్గంశాసన సభ్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలుకు హాజరు కాకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపించారు.బుధవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై పోరాటం చేయ కుండా, సోషల్ మీడియా పేరుతో లక్ష మంది యువత జీవితాలు నాశనం చేయడం సిగ్గుచేటని, ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీకి వెళ్లకుండా, ఇడుపులపాయ గెస్ట్ హౌస్‌కు వెళ్తాను అని చెప్పడం సిగ్గుచేటని శ్రీనివాసరావు విమర్శించారు . అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఇడుపులపాయ 850 య కరాలు,సరస్వతి పవర్ కు చెందిన 1600 య కరాల ప్రభుత్వ,అటవీ,రైతులకు చెందిన భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గ్రంథాలయ ఆవరణలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 4వతరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, సెమినార్, పాటలు, డాన్స్, మ్యూజికల్ చైర్స్ లాంటి వివిధ రకాల పోటీల ను ఈనెల19వతేదీ వరకు నిర్వహించటం జరుగుతుం దన్నారు. గెలుపొందిన విజేతలందరికీ 20వ తేదీన బహుమతుల ప్రదానం చేయడం జరుగుతుందని గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి తెలియజేశారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం సోలార్ విద్యుత్‌పై అవగాహన



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణం దిన్నెపురం లో చీమకుర్తి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ పై అవగాహన సదస్సు నిర్వహించి వినియోగ దారులకు సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించి దాని ద్వారా వినియోగదారులకు జరుగు ఉపయోగములు అలాగే గవర్నమెంట్ వారు ఇచ్చే సబ్సిడీ గురించి తెలియ పరచి ప్రతి ఒక్కరూ ఈ యొక్క పథకము వినియోగించు కోవలేనని శ్రీనివాసులు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్, దర్శి వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమ ములో మోహన రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, ట్.చంద్ర శేఖర రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి మరియు విద్యుత్ శాఖ సిబ్బంది మరియు వినియోగ దారులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రైతులు తాము వేసిన పంట లకు ఈపంట నమోదు, ఫసల్ భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ సూచి ంచారు. బుధవారం మండలంలోని పెదగోగుల పల్లె,రెడ్డి గారిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో మిను ము,కంది,వరి పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన మెళకువలు వివరిం చారు. ఈకార్యక్ర మంలో ఏఓ సంపత్ కుమార్,మండల వ్యవసాయ విస్త రణ అధికారి పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు,రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ బాలకిషోర్‌ను కలసిన ఆటోనగర్ యూనియన్ సభ్యులు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడ కు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు మెకానిక్లు, ఎలక్ట్రీషన్స్, చేతివృత్తి వారి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రహరీ గోడ కట్టాలని వారిని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళీచే యమని నోటీసులు ఇవ్వడంతో వారు ఎక్కడికి పోవాలని వారు వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ప్రత్యామ్నాయం స్థలం చూపించాలని లేకపోతే అక్కడ 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ఆటోనగర్ లా స్థలం కేటాయించి వారిని ఆదుకోవాలని యర్రగొండ పాలెం తహశీల్దార్ బాల కిషోర్ ని కలిసి వినతిపత్రాన్ని అందించారు. బాధితులతో మాట్లాడుతూ వినతిపత్రాన్ని తీసుకున్న ఎర్రగొండపాలెం తహసిల్దార్ బాలకిషోర్ ని తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

# 13వ తేదీలోపు గోకులాల షెడ్ల నిర్మాణాలు చేపట్టాలి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 13వ తేదీ లోపు మండలంలో గోకులాలు (పశువుల) షెడ్‌ల నిర్మాణాలు ప్రారంభించక పోతే వెంటనే రద్దు చేయాలని జిల్లా ఎన్‌ఆర్ఇజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసఫ్ కుమార్ డ్వామా సిబ్బందిని ఆదేశించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన గోకులాల షెడ్లు నిర్మాణాల అత్యవసర సమావేశంలో పిడి జోసెఫ్ కుమార్ ప్రసంగించారు. ఈ సమావేశానికి సంతనూ తలపాడు డ్వామా ఏపీవో కే.వాసంతి అధ్యక్షుత వహిం చారు. సంతనూతలపాడు మండలానికి పశు పోషకలకు సం బంధించి 70 గోకులాల షెడ్లు మంజూరు కాగా నేటి వరకు ప్రోగ్రస్ లేకపోవడంతో పిడి జోసఫ్ కుమార్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశుపోషకులకు సంబంధించి ఒక్కొక్క గోకులం గోకుల షెడ్డుకు సరాసరిన రెండు లక్షల 30 వేల రూపాయలు మంజూరు కాగా వీటిలో 90 శాతం సబ్సిడీ పోను లబ్ధిదారుడు 10 శాతం మాత్రమే చెల్లించాలన్నారు. తక్షణమే ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది గోకులం షెడ్లు ప్రారంభించేందుకు ఆయా పశు పోషకుల ను చైతన్య పరచాలన్నారు. గ్రామాల వారీగా దీనిపై టిఏలు, ఎఫ్ఏలు, తమ తమ టార్గెట్‌ను పూర్తి చేయాలని చర్యలు తీసుకొని ఉన్నట్టు పిడి జోసెఫ్ కుమార్ వారి హెచ్చ రిం చారు. గోకులాల షెడ్లు పాత వాటికి బిల్లులు చేయవద్దని, కొత్త షెడ్లు నిర్మాణా నికి ఎం.బుక్ చేయాలన్నారు. సమావేశంలో ఎన్‌ఆర్‌ఈజీ ఎస్ ఏపీడి పాలేటి వెంకటస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీని వాస రావు, కళ్యాణి, చెన్నమ్మ, రామకృష్ణ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## చిలకపాడులో 'పొలం పిలుస్తుంది'



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడు, పి.తక్కలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులు తమ వాటా ప్రీమియాన్ని చెల్లించాలని తద్వారా తాము సాగు చేసుకున్న పంట నష్టపోతే భీమా పొందే అవకాశం ఉంటుందని, రబి సీజనుల్లో వేసిన పంటలు శనగ, మినుము, పొగాకు పంటలను తప్పనిసరిగా ఈ పంట చేపించుకొని, ఫసల్ బీమా ప్రీమియంను చెల్లించవలనని సూచించారు. శనగ పంటకు ఎకరాకు 368 రూపాయలు, మినుము 103 రూపాయలు, జొన్న 60 రూపాయలు, మొక్కజొన్న 105 రూపాయలు, వరి 215 రూపాయలు, మరియు మిరప 525 రూపాయలు, ఎకరాకు ప్రీమియం చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అఫ్జల్, గ్రామ నాయకులు, రైతు సోదరులు అందరు పాల్గొన్నారు.

# ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మెరుగైన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీపీ రావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు అందరూ గ్రామ సర్పంచ్లను,ఎంపీటీసీ సభ్యులను, అధికారులను కోరారు.బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ హాలు నందు ఎంపీ డీవో అధ్యక్షతన నిర్వహించిన ట్రైనింగ్ సమావేశంలో అంద రూ సర్పంచ్లకు మరియు ఎంపీటీసీ సభ్యులకు అధికా రుల కు గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడు తూ మానవ వనరులను మరియు ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అన్ని శాఖల సమన్వయంతో గ్రామ అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రణాళికలను రూపొందించి ఆయా ఆన్లైన్ పోర్టల్ నందు పొందుపరచాలని తెలియజే శారు.మాస్టర్ ట్రైనర్లు వక్కలగడ్డ సురేష్, ఏ.చిన వెంకటేష్ బాబు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఎంపీపీ డి.వి.లలిత కుమారి,ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ఈవోపీఆర్డి టి. ఊహారాణి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: మేరుగ



రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు నమోదు చేయడం విచారకరమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మత్రి మేరుగ నాగార్జున అన్నారు. పట్టణంలోని ఎంసీఏ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని... ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని ధైర్య సాహసాలతో పోరాడి తాను అనుకున్నది సాధించారని గుర్తు చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనల్లో ప్రజా సంక్షేమమే ఆశయంగా ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు పంచిపెట్టిన మహోన్నత వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.

# టైరు బండ్లకు ఉచిత ఇసుకను అనుమతించాలి



రేపల్లె , మేజర్‌న్యూస్: టైర్ బండ్ల ద్వారా ఉచిత ఇసుక తరలింపుకు అనుమతించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎడ్ల బండి కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఉచిత ఇసుకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను అధికారుల అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను టైరు బండ్ల ద్వారా తరలించుకోవచ్చని ఉత్తర్వులు జారీ చేసినా పోలీస్, రెవెన్యూ అధికారులు మాత్రం ఎడ్ల బండి కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఎడ్లబళ్ల ద్వారా ముఠాకార్మికులు కృష్ణానదిలో నుండి ఓలేరు తదితర లంకగ్రామాలు నుండి ఇసుకను తీసుకువస్తుంటే ఓలేరు వద్ద భట్టిపోలు పోలీసులు, రెవిన్యూ అధికారులు పెనుమూడి వద్ద రేపల్లె పోలీసులు ఎడ్లబళ్లు ఆపి ఇసుకను రోడ్డుమీద పారబోయించటం, బెదిరించటం చేస్తున్నారని ఆరోపించారు. గత పది రోజుల నుండి రేపల్లెలోకి ఇసుక ఎడ్ల బళ్లని అనుమతించకపోవడంతో టైర్ బళ్ళ మీద ఆధార పడిన ఇసుక ముఠాకార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడు తున్నారని వివరించారు. ధర్నా కార్యక్రమంలో ఎడ్లబం డ్ల ఇసుక ముఠా వర్కర్ యూనియన్, సిఐటియు నాయ కులు జి.రాఘవయ్య, పి.వినోద్, ఎస్.గణేష్, టి.రామయ్య, సిఐటి యు నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయ కులు జె.ధర్మరాజు, కె.ఆశీర్వాదం,బి.ఆగస్టిన్ పాల్గొన్నారు.

## వైభవంగా కలశ ప్రతిష్ట



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పుల్లలచెరువులోని కోదండరా మస్వామి దేవస్థానంలో బుధవారం కలశ ప్రతిష్ట వైభవంగా జరిగింది.గోపురం కలశం ఊడిపోవడంవల్ల తిరిగి కలశాన్ని జీవ పునరుద్ధరించారు. ఈ సందర్భంగా శాంతి హెూమం నిర్వహించారు. గత రెండు రోజులుగా భక్తులు శ్రీ సీతా రామ స్వాములకు భక్తితో పూజలు నిర్వహిం చారు. వేద పండితులు ఆకలాంకం రామకృష్ణా చార్యులు కలశ ప్రతిష్ట,శాంతి హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడ్జెట్లో ఎన్నికల హామీల ఊసే ఎత్తని కూటమి ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో ఎన్నికల హామీలు నెం వేర్చేందుకు తగిన కేటా యింపులు లేకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాడి కొండ వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపటం లేదన్నారు. తక్షణం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాడికొండ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

## వైపి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: పేదవర్గాల వారిని ఆదుకునేందుకే వైపిరావు చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించటం జరిగిందని వైపిరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యన్నం సురేష్ పేర్కొన్నారు. బుధవారం భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో పంచా యతీ కార్యాలయ ఆవరణలో నిర్వహి ంచిన ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరా న్ని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ జ్ఞానసుందరి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెసర్లంక గ్రామ సర్పంచ్ వేములపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు,ప్రముఖ న్యాయవాది ఎరగళ్ల సాంబశివరావు,పీజీ అరుణ్ శాస్త్రి,జి శ్రీనివాసరావు,జంపాని రవి,దోవ పోలిమట్ల నాగేశ్వరరావు, హ్యూ మన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ కోఆర్డినేటర్ పిన్ని సాంబశివ రావు, ఆంధ్ర రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కాసు ల పద్మ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల గీత రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కారు మూరు హనొక్, వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.